www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 12 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 5,ఆదివారం,ఏప్రిల్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 12 | Rangareddy | Editor : Yela Purushotham | 5,Sunday,April,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# నగరనిజం

## జిల్లా అనుబంధం

# ప్రైవేట్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వెళ్లడం సిగ్గుచేటు

**ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు ?**

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అంటూ, మరో ప్రక్క ప్రైవేటు పాఠశాలల ప్రారంభోత్సవాల ?**

**విమర్శించిన మంచాల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా**



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 4 (నగరనిజం) : ఇబ్రహీంపట్నంలో ఓ ప్రైవేటు స్కూల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లడం సిగ్గు చేటని మంచాల మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలను పక్కన పెట్టి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేక విద్యార్థులు నానా అగచాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖను తన దగ్గరే ఉంచుకున్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రైవేట్ పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవడం అత్యంత బాధ్యతారాహిత్య చర్యగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన స్థాయిలో ఉన్న వ్యక్తి, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు మద్దతు ఇస్తూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లోపం, విద్యార్థుల తగ్గుదల వంటి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సమయంలో ముఖ్యమంత్రి ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రచారకర్తగా మారడం అనేది ప్రభుత్వ విద్యపై నిర్లక్ష్యానికి నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టి, పాఠశాలల్లో కనీస వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది సామాన్య ప్రజల పిల్లల భవిష్యత్తును కార్పొరేట్ విద్యకు అప్పగించే ప్రమాదకర ధోరణి అని వారు విమర్శించారు. ప్రజా విద్యను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఆ బాధ్యతను విస్మరించి ప్రైవేట్ విద్యకు ప్రోత్సాహం ఇవ్వడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. ఇప్పటికే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం అండగా నిలిచేలా వ్యవహరిస్తోందన్నారు. విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



**ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విప్ ఉల్లంఘించిన 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి అభ్యర్థిత్వం రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ నేతలు**

**ఇబ్రహీంపట్నం / నగరనిజం**

# 19 రోజుకి చేరిన గిరిజన రైతుల నిరాహార దీక్ష



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 4 ( నగరనిజం ) : ఫ్యూచర్ సిటీకి బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, రైతుల పేర్లు ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ యాచారం మండలం మర్లకుంట తండాలో రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శనివారం 19వ రోజుకు చేరుకుంది. ఈ రిలే నిరాహారదీక్షకు రైతు సంఘాల నాయకులు రైతులకు మద్దతు తెలిపారు. సంబంధించిన మంత్రులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు లంబాడి గిరిజనుల భూములు తీసుకోవడం అన్యాయమన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం 200 ఎకరాల పట్టా భూములు బలవంతంగా రైతుల నుండి లాక్కోవడం చట్ట విరుద్ధం అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఫార్మా రైతులకు న్యాయం చేస్తామని చెప్పి, నేడు అధికారంలోకి రాగానే మాట మారుస్తోందన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ లో తొలగించిన రైతుల పేర్లు తిరిగి నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రిలే నిరాహారదీక్షలో జనసేనా రాష్ట్ర నాయకులు సంపత్ నాయక్, గిరిజన సంఘాల జాక్ అధ్యక్షులు అశోక్ రాథోడ్, మైదాన ప్రాంతం సేవాలాల్ సేన అధ్యక్షులు రఘురాం రాథోడ్, జిల్లా అధ్యక్షులు నరేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, హరిచంద్ నాయక్, శ్రీకాంత్ నాయక్, గిరిజన రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు మినరల్ వాటర్ కంపెనీలు కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెంకటేష్**



హైద్రాబాద్ ఏప్రిల్ 4: ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందజేయాలి – లక్కీ డ్రాప్స్ మినరల్ వాటర్ విడుదల కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వెంకటేష్ ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచి నీటిని అందజేసేందుకు మినరల్ వాటర్ కంపెనీలు తమ వంతు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాజీవ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటేష్ అన్నారు. లక్కీ డ్రాప్స్ మినరల్ వాటర్ సంస్థ కార్యాలయాన్ని వారసీ గూడ లో జరిగిన కార్యక్రమంలో వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా "లక్కీ డ్రాప్స్" మినరల్ వాటర్ ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఓదెల శివరాజ్ తో కలిసి వెంకటేష్ మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా తాగునీటిని అందించాలని అన్నారు.మంచి క్వాలిటీతో చూడడానికి అందంగా లక్కీ డ్రాప్స్ మినరల్ వాటర్ బాటిల్స్ అందరికీ నచ్చుతుందని అన్నారు.అందులోని మంచినీరు కూడా ఎలాంటి కెమికల్స్ వాడకుండా సాధారణ మంచినీరు త్రాగితే ఏ విధంగా ఉంటుందో అలానే ఈ మినరల్ వాటర్ ఉందని అన్నారు. అందరూ వేసవి కాలంతో పాటు సాధారణ రోజుల్లో సైతం లక్కీ డ్రాప్స్ మినరల్ వాటర్ ను వాడాలని అన్నారు. కార్యక్రమంలో మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అంకేనపల్లి మల్లికార్జున రావు,నాగులపల్లి ఆనంద్ కుమార్,రాఘవ,ప్రశాంత్,అక్షయ్ కుమార్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న జర్నలిజం విద్యార్థుల పీఆర్ ఎక్స్ పో కార్యక్రమం

**విద్యార్థుల సృజన అభినందనీయం : రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు.**





కూకట్పల్లి ఏప్రిల్ 04,(నగర నిజం ప్రతినిధి) :సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో శనివారం రోజు నిర్వహించిన పీఆర్ ఎక్స్ పో ఆకట్టుకుంది. పొలిటికల్ కార్టూన్లు, ఫొటోగ్రఫీ, బుక్స్,న్యూస్ పేపర్లు,చేనేత వస్త్రాల ప్రదర్శన, ఫుడ్ కోర్ట్,హెర్బల్ టీ, మిల్లెట్స్ మాల్ట్, స్టోరీ టెల్లింగ్, ఏఐ జర్నలిజం, మీడియా లా, విన్నపం ఓ పోరాటం(ఎన్జీవో), రీసెర్చ్ జర్నలిజం వంటి విభిన్న అంశాలతో జర్నలిజం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఎక్స్ పోలో స్పిన్ వీడియో బూత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అందరూ అక్కడ ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావుతో కలిసి శాఖాధిపతి బీ.హెచ్ పద్మప్రియ ఈ ఎక్స్ పోను ప్రారంభించారు. అనంతరం ఇతర విభాగాల డీన్‌లు, అధ్యాపకులతో కలిసి వారు స్టాళ్లను సందర్శించారు. ఆయా స్టాళ్ల ప్రత్యేకతలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి ఫుడ్ కోర్టులోని వంటకాలను రుచి చూశారు. ఇతర స్టాళ్లలోని పలు ఉత్పత్తులను కొనుగోలు చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. వర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఆత్మీయ సందేశాన్ని పంపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ హనుమంతరావు మాట్లాడుతూ,ఈ ఎక్స్ పో నిర్వహించిన విద్యార్థులను, ప్రోత్సహించిన అధ్యాపకులను అభినందించారు. వర్సిటీలో తొలిసారిగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. తమ స్టాళ్ల ఏర్పాటు లక్ష్యం, వాటి ప్రత్యేకతలను విద్యార్థులు చక్కగా వివరించారని కొనియాడారు. డా. షేక్ హసీనా పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో డీన్ వనజ ఉదయ్, అకడమిక్ అధికారులు నర్సింహమూర్తి, బాలాజీ నాయక్, విశ్వ విద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు. పర్యవేక్షకురాలు డా. షేక్ హసీనా మాట్లాడుతూ విద్యార్థుల కృషి ఫలితంగా ఈ ఎక్స్ పో కార్యక్రమం విజయవంతం అయిందని తెలిపారు.

## సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీలలో తాగునీటి సమస్య పై మిషన్ భగీరథ, మున్సిపల్

# అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష సమావేశం

**ఎండా కాలంలో సంగారెడ్డి నియోజకవర్గం లో ఎక్కడా తాగు నీటి సమస్య రావద్దు... అధికారులకు జగ్గారెడ్డి నిర్మల ఆదేశం**

**నాలుగు మండలాలు , రెండు మున్సిపాలిటీల్లో తాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులను స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి, నిర్మల**

**ఆ ఇబ్బందుల ను తొలగించేందుకు అత్యవసర, శాశ్వత పనుల కోసం అవసరమైన నిధులు తెచ్చేలా కలెక్టర్, ప్రభుత్వానికి నివేదిక ఇస్తానన్న జగ్గారెడ్డి, నిర్మల**

**సంగారెడ్డి నియోజకవర్గం లో తాగునీటి సరఫరా లో తక్షణ అవసరాల కోసం 71 లక్షల అవసరమని అధికారుల ప్రతి పాదనలు**

**మిషన్ భగీరథ సరఫరా లో ఇబ్బందులు తొలగించేందుకు రూ.3 కోట్ల 70 లక్షల తో ప్రతిపాదనలు**

**తాగు నీటి ఎద్దడి ఉన్న చోట్ల తక్షణమే కొత్త బోర్లు వేయించి నీటి సరఫరా లో ఇబ్బందులు తొలగించాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి, నిర్మల**

**ప్రజలకు తాగు నీరు అందించడం కోసం మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ అధికారులకు సూచన**

**తాగు నీటి సరఫరా అనేది అత్యవసర అంశం.. ఆ సమస్య పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎవరి అనుమతుల కోసం ఎదురుచూడొద్దు. మీరే నిర్ణయాలు తీసుకోవాలి**



సంగా రెడ్డి ఏప్రిల్.4: వేసవి కాలం నేపథ్యం లో సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని జగ్గారెడ్డి, నిర్మల అధికారులను ఆదేశించారు. శనివారం సంగారెడ్డి పట్టణం రామ్ నగర్ లోని జగ్గారెడ్డి ఇంట్లో మిషన్ భగీరథ, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో జగ్గారెడ్డి, నిర్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. సంగారెడ్డి నియోజకవర్గం లోని నాలుగు మండలాల, రెండు మున్సిపాలిటీ లలోని స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

**కంది, సంగారెడ్డి మండలాలు:**

కంది, సంగారెడ్డి మండలాల్లో మిషన్ భగీరథ లో అత్యవసర పనుల కోసం 18 లక్షలు కావాలని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. కంది, సంగారెడ్డి మండలాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ ల వంటి పనుల కోసం రూ. 2.9 కోట్ల ప్రతిపాదనలు సిద్దం చేశామని, నిధులు మంజూరు చేయించాలని అధికారులు జగ్గారెడ్డి ని కోరారు.

**కొండాపూర్ మండలం**

కొండాపూర్ మండలం లో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం అత్యవసరంగా 10 లక్షలు అవసరమని అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు. మిషన్ భగీరథ శాశ్వత పనుల కోసం 80 లక్షల తో ప్రతీపాధనలు సిద్దం చేశారు. కొండాపూర్ మండలం లో మన్నాన్ పల్లి గ్రామానికి నీటి సరఫరా కోసం ప్రత్యేకంగా మునిదేవుని పల్లి లో సంప్ నిర్మాణం చేసి నీటి సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు జగ్గారెడ్డి కి వివరించారు.

**సదాశివపేట మండలం**

మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా కోసం అత్యవసరంగా 15 లక్షలు కావాలని అధికారుల వినతి నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో బోర్లు, మోటార్ ల కోసం 62 లక్షల తో ప్రతిపాదనలు సిద్దం చేసిన అధికారులు

**సదాశివపేట మున్సిపాలిటీ**

సదాశివపేట మున్సిపాలిటీ లోని 26 వార్డుల్లో మిషన్ భగీరథ ద్వారా రోజు విడిచి రోజు నీటి సరఫర జరుగుతుందని , దీనివల్ల ఇబ్బందులు వస్తున్నాయని స్థానిక నాయకులు జగ్గారెడ్డి కి తెలిపారు. సదాశివపేట లో 221 బోర్లు ఉండగా 30 బోర్లు పూర్తి గా డ్రై అయ్యాయని అధికారులు వివరించారు. తక్షణమే అవసరమైన చోట్ల అవసరం ఉన్న సంఖ్య లో వెంటనే బోర్లు వేయించాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. బోర్ల వేయడానికి టెండర్లు పూర్తయ్యాయి, త్వరలో వేస్తామ ని మున్సిపల్ కమిషనర్ వివరించారు. సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి లో వెంటనే బోర్ వేసి మోటార్ బిగించాలని జగ్గారెడ్డి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీ లో నీటి సరఫరా కోసం అత్యవసరంగా 30 లక్షలు కావాలని కమిషనర్ కోర గ, కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి తెలిపారు.

**సంగారెడ్డి మున్సిపాలిటీ**

సంగారెడ్డి మున్సిపాలిటీ కి మిషన్ భగీరథ నుండి ప్రతీ రోజూ 2 మీణ నీరు తక్కువగా వస్తుందని దీంతో అన్ని వార్డుల్లో పూర్తి స్థాయి లో నీటి సరఫరా చేయలేక పోతున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కూన సంతోష్ లు జగ్గారెడ్డి కి వివరించారు. మిషన్ భగీరథ నుండి బల్క్ వాటర్ సప్లై పెంచాలని కోరారు. మిషన్ భగీరథ నుండి వచ్చే నీటి పరిణామం కొలిచేందుకు ఫ్లో మీటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారుల ను జగ్గారెడ్డి ఆదేశించారు. తాగు నీరు అనేది అత్యవసరం అని ఈ విషయం లో అధికారులు సత్వర నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లో తాను తెచ్చిన మంజీరా వాటర్ స్కీమ్ ను గత పదేళ్ల కాలంలో నాశనం చేశారని అందుకే ఈ సమస్యలు వస్తున్నాయని జగ్గారెడ్డి తెలిపారు. ఈ సమీక్ష సమావేశం లో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ ,సత్యనారాయణ, చిరు, నర్సింహా రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి , సదాశివ పేట, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ లు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# నర్సప్పగూడ గ్రామ పంచాయతీలో ఉచిత ఆరోగ్య కేంద్రం గ్రామ సర్పంచ్ కొడిచర్ల రాజేశ్వరి శ్రీనివాస్ ప్రారంభించారు.

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ రంగారెడ్డి వారితో**

**ఆరోగ్యమే మహాభాగ్యం గ్రామ ప్రజల క్షేమమే మా లక్ష్యం అంటూ**

**ముందస్తు ఆరోగ్య పరీక్షలు - మంచి ఆరోగ్యానికి భరోసా**



షాద్ నగర్ ఏప్రిల్ 03 ( నగర్ నిజం ):99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు,పిల్లలకు సంపూర్ణ టీకాలురక్తపోటు, షుగర్ పరీక్షలు,అమ్మ ఒడి / తల్లి – శిశు ఆరోగ్య సేవలు,క్షయ వ్యాధి (టి.బి) గుర్తింపు మరియు చికిత్స,క్యాన్సర్ పరీక్షలు ఢ హెచ్.పి.వి టీకాలు,కౌమర దశ బాలికల ఆరోగ్య సేవలపై దృష్టి వయో వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై వైద్య శిబిరంతతో సమాచారాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబంధి, గ్రామ డిప్యూటీ సర్పంచ్ అప్పల సిద్ధయ్య, వార్డ్ సభ్యులు మెండే కృష్ణ, ఖ. సత్యమయ్య, నిరటి మహేందర్, జగ్గ పద్మమ్మ, మాజీ సర్పంచ్ గోవింద అశోక్, ఎత్తిన బీరప్ప, ఎ.శేఖర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సుజాత స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్




మొయినాబాద్, ఏప్రిల్ 04(నగర నిజం): మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోనీ సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ అధిక ఫీజులతో పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని అన్నారు వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజులను అధికంగా పెంచడాని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు వారి ధర్నాకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ధర్నాలో పాల్గొన్నది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థ అయిన సుజాత స్కూల్ దాదాపు 33 శాతం ఫీజులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి వసూలు చేయాలని చూడడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల వద్ద ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని అని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ గారికి డీఈఓ గారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు మండల ఎంఈఓ వెంటనే సుజాత స్కూల్ లో ఫీజులను ఎంక్వయిరీ చేసి పాఠశాల యాజమాన్యానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరవధికంగా ఆందోళన పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్,తల్లిదండ్రులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం శ్రీరామ్ నగర్ సర్పంచ్ గీతమైపాల్



మొయినాబాద్, ఏప్రిల్ 04 (నగర నిజం): గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజలకు నెరవేర్చడంలో దశల వారిగా అభివృద్ధి వనులు నిర్వహిస్తున్నామని శ్రీరామ్ నగర్ సర్పంచ్ ఏర్పుల గీతమైపాల్ అన్నారు. శనివారం మండల వరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులతో వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలు తనను ఎన్నుకున్నందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారిగా కృషి చేస్తున్నామన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా గ్రామంలో తడి, పొడి చెత్త వేరు చేయడం, వరిసరాల పరిశుభ్రత, పాఠశాలల అభివృద్ధి, ప్రజలకు త్రాగునీటి సమస్య ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజలతో తెలుసుకోని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సూచించారు. గ్రామస్తులందరు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉవ సర్పంచ్ సుమలతమెగ్రెడ్డి, వంచాయతీ కార్యదర్శి నరేష్ గౌడ్, వార్డు సభ్యులు అమరేందర్రెడ్డి, రమేష్, రాజు, ప్రభాకర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి స్పోర్ట్స్ హాకథాన్‌లో 'మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ' క్రీడాకారుల సత్తా చాటింపు







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నగర నిజం ప్రతినిధి): హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'స్పోర్ట్స్ హాకథాన్'లో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలను కైవసం చేసుకున్నారు. సుమారు 20కి పైగా క్రీడా విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో అకాడమీకి చెందిన యువ షట్లర్లు తమ ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అండర్–9 విభాగంలో సాన్వి చేలూరి సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో టైటిళ్లు సాధించి క్లీన్ స్వీప్ చేసి తన ప్రతిభను చాటింది. అండర్–13 బాలుర విభాగంలో శ్రీ లిఖిత్, అద్వైత్ సంబరి జోడీ అద్భుత సమన్వయంతో ఆడి ఫైనల్స్‌కు చేరుకుని రన్నరప్ స్థానంతో వెండి పతకాన్ని దక్కించుకున్నారు. అండర్–15 బాలికల విభాగంలో సాన్వి లట్టాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సెమీఫైనల్లో ఒడిశాకు చెందిన అర్చిసా పండాపై 15–07తో విజయం సాధించిన ఆమె, ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో గచ్చిబౌలి ా×కి చెందిన టాప్ ర్యాంకర్ తనిష్ట శ్రీనివాస్పై 15–11 స్కోరుతో గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది. క్రీడాకారుల విజయంపై అకాడమీ హెడ్ కోచ్, జాతీయ స్థాయి క్రీడాకారుడు వేణు ముప్పాల హర్షం వ్యక్తం చేశారు. "మా అకాడమీ శిక్షణ నాణ్యతకు ఈ విజయాలే నిదర్శనం. యువ క్రీడాకారులను ఛాంపియన్లుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. క్రమశిక్షణ, నైపుణ్యాల పెంపుపై మేము ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం," అని తెలిపారు. ఇక వేసవి సెలవులను పురస్కరించుకుని మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఏప్రిల్ 5 నుండి జూన్ 5 వరకు ప్రత్యేక 'సమ్మర్ కోచింగ్ క్యాంప్'ను నిర్వహించనున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. ప్రొఫెషనల్ శిక్షణ పొందాలనుకునే క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది.

# అపోలో ఆసుపత్రిలో గుండె సంబంధిత చికిత్స పొందుతున్న బాధితున్ని పరామర్శించిన

**ఎమ్మెల్యే మేఘ రెడ్డి**



తెలంగాణ హైదరాబాద్: నగర నిజం ఏప్రిల్ 4(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో గుండె సంబంధిత శాస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దమందడి మండలం ముందరితండా గ్రామానికి చెందిన వెంకటేష్ ను శనివారం నాడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు,యువకుడైన వెంకటేష్ గుండె సంబంధిత వ్యాధితో మొదటి నుంచే ఇబ్బందులు ఎదుర్కొంటుండేవాడు. ఇటీవల అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యాడు దానితో కుటుంబ సభ్యులు హైదరాబాదులో ఉన్న అపోలో ఆసుపత్రులు చేర్పించగా వారు రాష్ట్ర చికిత్స నిర్వహించే స్టంట్ ఏర్పాటు చేశారు ఈ క్రమంలో తూడి మేఘారెడ్డి అపోలో ఆసుపత్రిలో గుండె బాధితుడు వెంకటేష్ ను పరామర్శించారు మరియు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు బాధితునికి ఇబ్బంది ఏ సమయంలో అయినా తను అందుబాటులో ఉంటారని ఎలాంటి సహాయ సహకరణ అందిస్తారని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# ఎల్బీనగర్ ప్రళవి గార్డెన్స్‌లో మార్మోగిన బీసీ ఆత్మగర్జన సభ

**బీసీ రాజ్యాధికార వేదిక అధ్యక్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్**

**యువత, మహిళలు ముందుంటేనే బీసీ రాజ్యాధికారం సాధ్యం**







ఎల్బీనగర్, ఏప్రిల్ 4 (నగర నిజం): బీసీలకు రాజకీయ అధికారం సాధించాలనే ప్రధాన లక్ష్యంతో ఎల్బీనగర్ పరిధిలోని చింతలకుంట ప్రళవి గార్డెన్స్‌లో బీసీ ఆత్మగర్జన సభ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సభకు బీసీ వర్గాల నుంచి భారీ స్థాయిలో స్పందన లభించడం గమనార్హం. యువత, మహిళలు, మేధావులు, కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ఉత్సాహం నింపారు."బీసీ రాజ్యాధికార వేదిక అధ్యక్షుడు ఐతగోని రాఘవేంద్ర గౌడ్" ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు "రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య" ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే బీసీ ఉద్యమ సారథులు గుజ్జ సత్యం, మాజీ డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, వి.జి. నారగోని, కటకం నర్సింగరావు, కత్తి వెంకటస్వామి, జర్నలిస్ట్ పల్లె రవికుమార్, ఈశ్వరమ్మ యాదవ్, కాచం సత్యనారాయణ, కూరెళ్ళ వేములయ్య గౌడ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలు రిజర్వేషన్లు, సబ్ ప్లాన్, కార్పొరేషన్లు, ఉద్యోగాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి స్థాయి న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా బీసీల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని విమర్శించారు. బీసీలకు నిజమైన సాధికారత రావాలంటే రాజకీయ అధికారమే కీలకమని, నిర్ణయాధికార స్థానాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం బీసీ సమాజం మొత్తం ఐక్యంగా కదిలి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. బీసీ యువత ముందుకు రావాలని, మహిళలు ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని, మేధావులు మార్గదర్శక పాత్ర పోషించాలని, కార్మికులు, కర్షకులు తమ హక్కుల కోసం సంఘటితంగా నిలవాలని నాయకులు సూచించారు. బీసీల అభ్యున్నతికి రాజకీయ శక్తిగా ఎదగడం ఒక్కటే మార్గమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ, బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కుంట్లూరు వెంకటేష్, బొమ్మ రఘురాం నేత, ఎర్రమాద వెంకన్న నేత, పిడికిలి రాజు, జిల్లా నరేందర్, కే.వి. గౌడ్, గజ్జె శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ కాసోజు విద్యారాణి, కర్నాటి మనోహర్ నేత, అశోక్ శాఖ్యా, పోచబోయిన సురేష్ యాదవ్, లగ్గొని శ్రీధర్ గౌడ్, బూతే దేవన్న, కేతావత్ రాజు, మారుపంగ వెంకన్న, సుర్వి రమేష్ గౌడ్, సుర్వి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్‌ఘాట్‌లో 'సూపర్ డీజీ ప్లానెట్' 5వ బ్రాంచ్ ప్రారంభం





ఎల్బీనగర్, ఏప్రిల్ 4 (నగర నిజం): నగర ప్రజల ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొబైల్ యాక్సెసరీస్, ఫ్యాషన్ జువెలరీ, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను ఒకేచోట అందించే 'సూపర్ డీజీ ప్లానెట్' 5వ బ్రాంచ్ నూతన షోరూం కర్మన్‌ఘాట్‌లో ప్రారంభమైంది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి "టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్" మరియు ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య ముఖ్య అతిదులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరల్లో అందుబాటులో ఉండేలా ఇలాంటి ఆధునిక షోరూమ్‌లు ఏర్పడటం ఆనందకరమని తెలిపారు. ఒకేచోట విభిన్న విభాగాలకు చెందిన వస్తువులు లభించడం వినియోగదారులకు సౌకర్యాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు మొహ్మద్ సలీం, మొహ్మద్ షకీల్ (బ్రాంచ్ ఓనర్) పాల్గొన్నారు. అలాగే కార్వాన్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత ఉస్మాన్ హల్ హాజ్రీ, డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, మెగావత్ గణేష్ నాయక్, దేవాలయ కమిటీ డైరెక్టర్ దుర్గా రెడ్డి, నరేష్ గుప్తా, నాయకులు ఆల వెంకట్ రెడ్డి, శరత్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. షోరూం ప్రత్యేకతల గురించి నిర్వాహకులు మాట్లాడుతూ, మొబైల్ యాక్సెసరీస్, ఫ్యాషన్ జువెలరీ, ఆధునిక ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను విస్తృతంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నాణ్యత, సరసమైన ధరలు, విభిన్న ఎంపికలు తమ ప్రత్యేకతలని పేర్కొన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ షోరూం ఆకర్షణీయంగా రూపొందించబడిందని వెల్లడించారు.

# దివ్యాంగుల హక్కుల కోసం చైతన్యపురిలో గర్జించిన స్వరాలు.. హామీల అమలు కోరుతూ డిమాండ్

**"బీఆర్ఎస్ నాయకులు తోట మహేష్ యాదవ్,"**

**"బీఆర్ఎస్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి"**





ఎల్బీనగర్, ఏప్రిల్ 4 (నగర నిజం): దివ్యాంగుల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చైతన్యపురిలో నిర్వహించిన సమావేశం చైతన్యాన్ని రేకెత్తించింది. చైతన్యపురి డివిజన్ పరిధిలోని మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్‌లో నాగభూషణం ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి "బీఆర్ఎస్ నాయకులు తోట మహేష్ యాదవ్," "బీఆర్ఎస్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి" ముఖ్య అతిథులుగా హాజరై దివ్యాంగుల సమస్యలపై స్పందించారు. వారు మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి తగిన సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన పథకాలు సమర్థవంతంగా అమలుకావాలంటే అధికారులు చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, గ్రామ స్థాయి నుంచి నగర స్థాయి వరకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి విద్య, ఉపాధి, వైద్యం రంగాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు. సమావేశంలో పాల్గొన్న వికలాంగుల నాయకులు అశోక్, ప్రభాకర్, అంజి, వేణు, ఆంజనేయులు తదితరులు తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించారు. పెన్షన్ల పెంపు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలు, సౌకర్యాల మెరుగుదల, ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, సమాజంలోని అన్ని వర్గాలు వారికి తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. సమావేశం దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

# త్రిమూర్తి సీడ్స్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు భారీ దిగుబడిపై ఆశలు




వలిగొండ ఏప్రిల్ 4( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆత్మకూర్ గ్రామ సమీపంలో రైతుల కోసం త్రిమూర్తి సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. నూతన వంగడాలపై రైతులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని ఈ కార్యక్రమంలో ప్రముఖులు సూచించారు.ఈ సందర్భంగా ఆత్మకూర్‌కు చెందిన రైతు తవిటి నరసింహ తన వ్యవసాయ పొలంలో రెండు ఎకరాల్లో త్రిమూర్తి సీడ్స్ వారి ౹వీ=ఎ 5786 రకం సాగు చేసి మంచి ఫలితాలు సాధించాడు. పంటలో ఒక్కొక్క కంకిలో సుమారు 400 వరకు గింజలు ఉన్నాయని, ఎకరాకు 45 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతు విశ్వాసం వ్యక్తం చేశాడు.రైతు విజయాన్ని గుర్తించి కంపెనీ ప్రతినిధులు టి ఎస్ ఎమ్ మల్ల మధు ఆధ్వర్యంలో అతనిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సుమారు 80 మంది రైతులు హాజరై, కొత్త వంగడాలపై అవగాహన పొందారు.ఈ సదస్సులో శివ సాయి ట్రేడర్స్ ఆత్మకూర్ డీలర్ పంజాల రామకృష్ణ గౌడ్, కంపెనీ ప్రతినిధులు మరియు ఇతరులు పాల్గొన్నారు. రైతులు నూతన సాంకేతికతలు, వంగడాలను అవలంబిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ఈ సదస్సు ద్వారా స్పష్టమైంది.

# కర్మాన్ ఘాట్‌లో 'వైబ్ ఈవెంట్స్' ఎగ్జిబిషన్ సీజన్-5 ప్రారంబం.. ఫ్యాషన్, ఫుడ్, ఫన్‌కు వేదిక







ఎల్బీనగర్, ఏప్రిల్ 4 (నగర నిజం): నగర ప్రజలకు వినోదంతో పాటు షాపింగ్, రుచికరమైన ఆహార విందును అందించేందుకు 'వైబ్ ఈవెంట్స్' ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ సీజన్-5ను ఘనంగా నిర్వహించారు. కర్మన్‌ఘాట్‌లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్‌లో శనివారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగింది. ఈ ఎగ్జిబిషన్‌కు ప్రవేశం ఉచితం కాగా, ఫ్యాషన్, ఫుడ్, ఫన్ అనే థీమ్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కార్యక్రమంలో లైవ్ ఫుడ్ స్టాల్స్, అన్‌లిమిటెడ్ షాపింగ్, పిల్లల కోసం ప్రత్యేక ఫన్ జోన్ ఏర్పాటు చేశారు. ప్రతి గంటకు ప్రత్యేక బహుమతులు కూడా అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా "లైఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోచ్ రజిత మైనంపల్లి," "టీవీ5 క్రియేటివ్ హెడ్ భవాని" హాజరయ్యారు. స్పాన్సర్‌గా ఎల్ఎన్ఎస్ జువెలర్స్ వ్యవహరిస్తోంది. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు "శిరీష రెడ్డి," "శశిరేఖ రెడ్డి" సమన్వయం చేస్తూ విజయవంతంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ఫ్యాషన్, ఫుడ్, ఫన్ అనే థీమ్‌తో కుటుంబ సమేతంగా వచ్చి వినోదంతో పాటు షాపింగ్‌ను ఆస్వాదించేందుకు ఇది మంచి అవకాశం అని తెలిపారు.







# మాదిగ మహాశక్తి జెండా ఆవిష్కరణ సభ




సికింద్రాబాద్, 04 ఏప్రిల్ (నగర నిజం) : మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ సభ ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మాదిగ సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, హక్కుల సాధన దిశగా ప్రజల్లో చైతన్యం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, సామాజిక సమానత్వం కోసం పోరాటం కొనసాగించాలని సభలో పిలుపునివ్వనున్నారు. మాదిగల అభ్యున్నతి కోసం విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పించాలని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సభలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మాదిగ యువత, మహిళలు, సంఘ నాయకులు పాల్గొననున్నారు. సమాజ అభివృద్ధికి ఐక్యత అవసరమని, అందరూ కలిసి ముందుకు సాగాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ వద్ద నిర్వహించబడుతుంది. పాల్గొని సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ అండర్ట్ 13 క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల క్రికెటర్ ఎస్.నిహాల్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్: ఏప్రియల్ 4 (నగర నిజం )తెలంగాణ అండర్ట్ 13 టోర్నమెంట్ మ్యాచ్ లు సి.ఐ.ఎల్ క్రికెట్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగింది. ఈ మ్యాచులు జి.కె క్రికెట్ అకాడమీ తొర్రూర్. సి.ఐ.ల్ క్రికెట్ అకాడమీ వారు హోరా హోరీ గా ఆడటం జరిగింది. జి.కె క్రికెట్ అకాడమీ నుండి .ఎస్ నిహాల్ రెడ్డి అనే బాలుడు ఐదు వికెట్స్. యోజిత్ అనే బాలుడు నాలుగు వికెట్స్ తీశారు. నిహాల్ రెడ్డి, అల్ గా ఉత్తమ ప్రతిభ కనబరచడంతో కోచ్ చంద్రశేఖర్ బాలుని అభినందించాడు. ప్రస్తుతం నిహాల్ రెడ్డి ఎస్.టి జోసెఫ్ స్కూల్ లో 6 వ తరగతి చదువుతున్నాడు.

# మునగనూరు లో పి.ఆర్ రియల్ ఎస్టేట్స్ ఘనంగా ప్రారంభోత్సవం



మునుగనూరు: ఏప్రిల్ 4 (నగర నిజం)మునగనూరు పరిధిలోని శ్రీరామానుజా నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పిఆర్ రియల్ ఎస్టేట్స్' కార్యాలయం శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత పాండురంగయ్య మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా మునగనూరు మరియు పరిసర ప్రాంతాల్లో సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలా, అన్ని రకాల అనుమతులు కలిగిన ప్లాట్లను, వెంచర్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ వాసులు వ్యాపారవేత్తలు పాల్గొని సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ రామానుజా నగర్ కాలనీ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఇలాంటి రియల్ ఎస్టేట్ సంస్థలు అందుబాటులోకి రావడం వల్ల స్థానిక అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వాత్సల్య స్కూల్ వార్షికోత్సవానికి మంత్రి ఆహ్వానం



హయత్ నగర్, 5 ఏప్రిల్ (నగర నిజం) : వాత్సల్య స్కూల్ మొదటి వార్షికోత్సవం తో పాటు నూతన భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని ప్రత్యక్షంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఆహ్వానానికి స్పందించిన మంత్రి కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సోదరుడు దామోదర రామచందర్, ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గిరి యాదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుమన్ పాల్గొన్నారు. వాత్సల్య స్కూల్ కరస్పాండెంట్ లహరి తెలిపిన ప్రకారం, ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. స్కూల్ అభివృద్ధికి ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం నిర్వహణ






సికింద్రాబాద్, 4 ఏప్రిల్ (నగర నిజం) : ఉత్తర లాలాగూడ అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని బడి మసీదు ప్రాంతం సమీపంలో యూపీహెచ్సీ తుకారంగేట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ నివాసులు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందారు. శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తపోటు, షుగర్, జ్వరం వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు అధికంగా పాల్గొని వైద్యుల సలహాలు తీసుకున్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధులు, పరిశుభ్రత, సరైన ఆహారం, వ్యాయామం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని శిబిరాన్ని సందర్శించారు. శ్రీనివాస్ గౌడ్, అమర్ బన్సోడే, గోనే శ్రీనివాస్ తదితరులు ప్రజలతో మాట్లాడి ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహించడం అవసరమని తెలిపారు. ఏఎన్ఎమ్ ఎన్ సుదీవెన పర్యవేక్షణలో ఆశా కార్యకర్తలు జి ఉమ, రాధిక, జె దేవిక శిబిరం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. స్థానిక ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.




Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE